ప్రచురణార్హమైన

**భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము**

**క్రిమినల్ అప్పీలు అధికార పరిధి**

**క్రిమినల్ అప్పీల్ నెం. /2023**

**(స్పెషల్ లీవ్ పిటిషన్ (సిఆర్ఎల్) నెం. 7099/2018 నుంచి ఉత్పన్నమైనది)**

బి. వి. శేషయ్య. ... అప్పీలుదారు (లు)

వర్సెస్

తెలంగాణ రాష్ట్రం మరియు ఇంకొకరు ... ప్రతివాదు (లు)

**సహితముగా**

**క్రిమినల్ అప్పీల్ నెం. /2023**

**(స్పెషల్ లీవ్ పిటిషన్ (సిఆర్ఎల్) నెం. 7100/2018 నుంచి ఉత్పన్నమైనది)**

బి. వంశీ కృష్ణ. .... అప్పీలుదారు (లు)

వర్సెస్

తెలంగాణ రాష్ట్రం మరియు ఇంకొకరు .... ప్రతివాదు (లు)

**తీర్పు**

**కృష్ణ మురారి, న్యాయమూర్తి.**

అనుమతి మంజూరైనది.

2. హైదరాబాద్ లోని ఉన్నత న్యాయస్థానములో క్రిమినల్ రివిజన్ కేసు నంబర్లు.1678/ 2014 మరియు 1679/2014 లో 17.04.2018 తేదీన వెలువరించిన ఆక్షేపిత ఉత్తర్వులు మరియు తీర్పును సవాలు చేస్తూ అప్పీలుదారులు , ప్రస్తుత అప్పీళ్ళు దాఖలు చేశారు.

3. ఈ అప్పీళ్ల నిమిత్తం, ప్రస్తుత కేసు యొక్క వాస్తవాలు, సంక్షిప్తంగా, ఈ విధంగా ఉన్నాయి. 2వ ప్రతివాది వేసిన ప్రైవేట్ కంప్లయింట్ పై అన్యాక్రాంత యోగ్య పత్ర చట్టం ( నెగోషియబుల్ అండ్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్,) 1881 నందలి సెక్షన్–138 క్రింద అప్పీలుదారులపై ప్రొసీడింగ్స్ అరంభింప బడినాయి. ఈ ప్రొసీడింగ్స్ ట్రయల్ కోర్టు ద్వారా అప్పీలుదారులను దోషులుగా నిర్ధారించుటకు దారితీసాయి .

4. పెట్టుబడులు పెట్టడం అనే నెపంతో అప్పీలుదారులు 2వ ప్రతివాది నుంచి డబ్బు తీసుకుని, వారి స్వలాభం కోసం, ఆదాయం కోసం, అక్రమ లబ్ది పొందారని ఆరోపించారు.

5. అప్పీలుదారులను దోషులుగా నిర్ధారించిన తరువాత, వారు ఉన్నత న్యాయస్థానములో రివిజను దాఖలు చేశారు. అప్పీలుదారులు రివిజను దాఖలు చేసిన సమయంలో, కక్షిదారులు తమలో తాము వివాదాన్ని పరిష్కరించు కొనే క్రమంలో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు.

6. అవగాహన ఒప్పందంలోని క్లాజ్ 8 ఈ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలని మరియు, వివాదం కనుక సామరస్యంగా పరిష్కరించబడకపోతే, దానిని మొదటగా ఏకైక మధ్యవర్తి (సోల్ ఆర్బిట్రేటర్)కి అప్పగించాలని సూచిస్తుంది. ఈ అవగాహన ఒప్పందంలోని క్లాజ్ 8 ఈ క్రింది విధంగా ఉంది:

> " ఈ పత్రం కింద ఏ వివాదమైనా సామరస్యంగా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది.
> ఒకవేళ వివాదం సామరస్యంగా పరిష్కరించబడకపోతే, ఈ అంశాన్ని శ్రీ వెంకయ్యగారి
> కుమారుడైన శ్రీ జొన్నలగడ్డ శ్రీనివాసరావుకు ఏకైక మధ్యవర్తిత్వము అప్పగించాలి.
> ఆయన అంతిమంగా జారీ చేసిన 'అధి నిర్ణయం'కు కక్షదారులంతా కట్టుబడి ఉండాల్సి
> ఉంటుంది. నిర్దేశం నమోదు కాగానే, ఏకైక మధ్యవర్తి కక్షిదారుల వాదనలను విని
> అంతిమముగా "అధి నిర్ణయము"(అవార్డు) జారీ చేస్తాడు. మధ్యవర్తిత్వ పరిష్కారము,
> మరియు రాజీ చట్టము మధ్యవర్తిత్వ కార్యకలాపాలకు వర్తిస్తాయి. మధ్యవర్తిత్వ స్థలము
> ఒంగోలు మాత్రమే.

7. ఒప్పందంలోని షరతుల ప్రకారం, 2వ ప్రతివాది ఉన్నత న్యాయస్థానములో రాజీ పిటిషను దాఖలు చేయడానికి బద్దుడై ఉన్నాడు. అయితే అతడు అట్లు చేయుటలో విఫలమైనాడు. 2వ

ప్రతివాది అంగీకరించినట్లుగా, అటువంటి రాజీ పిటిషను దాఖలు చేయకపోవడం ఇప్పుడు ఉన్నత న్యాయస్థానము రివిజన్ పిటిషన్ ను తోసిపుచ్చుటకును అప్పీలుదారులను నేరస్తులుగా నిర్ధారించుటకు దారి చూపించింది.

8. మా దృష్టిలో, కక్షిదారులు కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం యొక్క నిబంధనలు మరియు షరతులు, అవగాహన ఒప్పంద పత్రం క్లాజ్ 8లో పేర్కొన్న విధంగా, వివాదాన్ని సామరస్య పూర్వకంగా లేదా మధ్యవర్తిత్వము ద్వారా పరిష్కరించుకోవడానికి కక్షిదారులను బద్దులను గావిస్తుంది.

9. అటువంటి పరిస్థితిలో, దిగువ కోర్టుల ఆదేశాలను ఆధారంగా చేసుకొని అప్పీలు దారులను దోషులుగా నిర్ధారించలేము, ఎందుకనగా పరిష్కారం అనేది నేరం విషయంలో రాజీ పడటం తప్ప వేరొకటి కాదు.

10. మెస్సర్స్ మీటర్స్ అండ్ ఇన్స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అండ్ అనదర్ వర్సెస్ కాంచన మెహతా (2018(1) ఎస్.సి.సి 560) కేసులో ఎన్.ఐ చట్టంలోని సెక్షన్ 138 కింద నేర స్వభావం ప్రాధమికముగా సివిల్ నేరానికి సంబంధించినదని, మరియు నిర్దిష్టముగా రాజీకి వీలయిన నేరమని తీర్పు చెప్పింది.

ఈ తీర్పుకు సంబంధించిన పేరాను ఇక్కడ ఉదాహరించడమైంది:

> " వ్యాపార లావాదేవీలు సజావుగా సాగేందుకు వీలు కల్పించడం ఈ శాసన లక్ష్యంగా న్యాయస్థానము గమనించింది.అనేక లావాదేవీలలో చెక్కులను కేవలం రుణదాతలను మోసగించే క్రమంలో నిమిత్త మాత్రముగా చేసినందున ఈ నిబంధన అవసరం. బ్యాంకింగ్, ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థలు మరియు అన్యాక్రాంత యోగ్య పత్ర శాసనాలు (సవరణ) చట్టము 1988 (నెగోషియేబుల్ ఇన్స్ట్రుమెంట్స్ లాస్ (అమెండ్మెంట్) యాక్ట్,1988) ద్వారా చెల్లింపుదారు మరియు వ్యాపార లావాదేవీల విశ్వసనీయత కారణంగా లెక్కించలేని నష్టం, హాని మరియు అసౌకర్యం కలిగిస్తుంది. అదే సమయంలో, సెక్షన్ 138 కింద నేర స్వభావం ప్రధానంగా సివిల్ నేరానికి సంబంధించిందని, మరియు 2002 సవరణ ప్రత్యేకంగా దీనిని రాజీ పడేలా చేసిందని కూడా న్యాయస్థానము గమనించిది. "

11. కక్షిదారులు ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవడం మరియు నేరం విషయంలో రాజీ పడటం తద్వారా వ్యాజ్య ప్రక్రియ నుండి తమను తాము రక్షించుకోవడంలో ఇది చాలా స్పష్టమైన కేసు. కక్షిదారులు అటువంటి చర్య తీసుకోవడానికి మరియు, శాసనము వారు అలా చేయడానికి చాలా స్పష్టంగా అనుమతించినప్పుడు, ఉన్నత న్యాయస్థానము ఆవిధంగా రాజీ పడటాన్ని అతిక్రమించి తన ఇష్టాన్ని అమలు చేయజాలదు.

12. 2వ ప్రతివాది ఉన్నత న్యాయస్థానములో రాజీ పిటిషను విధిగా దాఖలు చేయవల్సి యున్నప్పటికీ, ఆ విధముగా చేయకపోవడం ఉన్నత న్యాయస్థానము నుండి కీలక సమాచారాన్ని ఉప సంహరించుకున్నారని, కూడా గమనించాలి. ఇది అప్పీలు దారుల యొక్క అనవసర నేర నిర్ధారణకు దారితీసినది .

13. అందువల్ల, మేము దోష నిర్ధారణను ధృవీకరించిన ట్రయల్ కోర్టు ఉత్తర్వులను రద్దు చేస్తూ ఈ అప్పీళ్లను అనుమతిస్తున్నాము. అయితే, అవగాహన పత్రం నిబంధనల మేరకు తమ వివాదాన్ని పరిష్కరించుకొనేందుకు కక్షిదారులు స్వేచ్ఛను కలిగి యున్నారు.

......న్యాయమూర్తి
(కృష్ణ మురారి)

..... న్యాయమూర్తి
(వి. రామ సుబ్రమణియన్)

**న్యూఢిల్లీ:**
**ఫిబ్రవరి** 01, 2023.